మొక్కలు నాటి సంరక్షించాలి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రాందేవ్‌రావ్ ప్రాంగణంలో శుక్రవారం సనత్‌నగర్ లయన్స్ క్లబ్ సభ్యులు, కుముదిని దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ యాజమాన్యం స్కూల్ ప్రాంగణంలో 350 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో సనత్‌నగర్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ రంజిత్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండురంగనగర్ వీకర్ సెక్షన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. గ్యాస్ గోడౌన్ నుంచి రైల్వే ట్రాక్ వరకు ఉన్న ఓపెన్ నాలాపై స్లాబ్‌ను ఇళ్ల మధ్యలో కొంత మేర వదిలి పెట్టారని స్థానికులు వివరించారు. ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా వారు కోరారు. చెత్తా చెదారాన్ని తొలగించాలన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

ఆల్విన్‌కాలనీ: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అడిషనల్ డీసీపీ సత్యనారాయణ అన్నారు. వివేకానందనగర్‌లోని గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్ ప్రైమరీలో శుక్రవారం ఇన్వెస్టిచర్ సెర్మనీ ఘనంగా నిర్వహించారు. 2025–26 సంవత్సరానికి నూతన విద్యార్థి నాయకుల నియామకం జరిగింది. ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్టు నందిని అగసారా, గౌరవ అతిథిగా చైర్మన్. పి. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సయ్యద ఖురతుల్ అయెన్‌లు హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గుంతల రోడ్లకు మరమ్మతులు



మూసాపేట: మూసాపేట, భరత్‌నగర్ కాలనీలో ఏర్పడ్డ గుంతలకు శుక్రవారం అధికారులు మరమ్మతులు చేశారు. గత నెల 28న 'సాక్షి' దిన పత్రికలో 'గుంతలమయం.. వాహనదారుల్లో భయం' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు 29న ఆంజనేయ నగర్‌లో మరమ్మతుల చేయగా.. శుక్రవారం భరత్‌నగర్ కాలనీలోని గుంతల రోడ్లకు మరమ్మతుల ప్రారంభించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పీఏసీ చైర్మన్ గాంధీ



చెక్కులు అందజేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 51 మంది లబ్ధిదారులకు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, పోతుల రాజేందర్, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆయా కాలనీల్లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషీగూడ పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లకు సంబంధించిన పెండింగ్ పనులపై కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన శుక్రవారం కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఒక వీధిలో డ్రైనేజీ, 3 సీసీ రోడ్లు పెండింగ్‌లో ఉన్నాయని, సంబంధిత అధికారులతో ఎస్టిమేషన్ వేయించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా డివిజన్‌లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, పాండుగౌడ్, పోశెట్టి గౌడ్, కాలనీ అధ్యక్షులు అంజయ్య యాదవ్, సెక్రటరీ కె. రమేష్, ఆర్. ఆంజనేయులు, కోటేశ్వరరావు, ఎల్. రాజు, పి. పోచయ్య, తాత బాబు, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, స్వరూప, దేవి, యోగేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

హైటెన్షన్ రోడ్డును విస్తరిస్తాం: హైడ్రా కమిషనర్



లక్ష్మీనగర్ నాలాను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: బోరబండ, అల్లాపూర్ డివిజన్‌ల మధ్యన ఉన్న హైటెన్షన్ రోడ్డును అయ్యప్ప సొసైటీ ప్రధాన రోడ్డు వరకు విస్తరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. శుక్రవారం బోరబండ, అల్లాపూర్ డివిజన్‌లలో పర్యటించి మాట్లాడారు. సున్నం చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు పక్క నుంచి మాదాపూర్‌కు వెళ్లే రోడ్డును చేపట్టాలని స్థానికులు కోరారు. అదే విధంగా సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలాకు ఇరువైపులా వర్షం నీరు నిలవటంతో పాటు మురుగునీరు అకాల వర్షాలు కురిసినప్పుడు ఇళ్లల్లోకి వస్తున్నాయని వివరించారు. నాలాను త్వరలో విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహాబేగం, బాబా ఫసియుద్దీన్, నాయకులు గౌసుద్దీన్, కృష్ణారావు, సంజీవరెడ్డి, రామకృష్ణ, చోట షరీఫ్, ఖదీర్ పాల్గొన్నారు.

'చిమ్మపూడి' ఆధ్వర్యంలో 'బాలవికాస్-రాష్ట్ర వికాస్'

ఆల్విన్‌కాలనీ: చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలవికాస్–రాష్ట్ర వికాస్ కార్యక్రమం హైదర్‌నగర్‌లోని బాల బాలికల సదన్‌లో నిర్వహించారు. 30 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సంస్థ కార్యదర్శి అప్పాజీ శ్రీనివాస్, అంగన్‌వాడీ ఇన్‌చార్జి బి.ఎల్లమ్మ పాల్గొని బ్రెడ్, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. సంస్థ ద్వారా అంగన్‌వాడీ సెంటర్లు, వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలు, ఆసుపత్రుల్లో రోగులు, తదితరులకు పోషకాహారం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తుందన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనులు ప్రారంభం

బాలానగర్: బాలానగర్ డివిజన్‌లోని జేపీఆర్ ద్వారకామయి కాలనీలో డ్రైనేజీ పైపులైన్ పనులను శుక్రవారం వాటర్‌వర్క్స్ మేనేజర్ అనిల్‌కుమార్‌తో కలిసి కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఖాజా, కృష్ణమూర్తి, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, మల్లారెడ్డి, జాబేర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఆల్విన్‌కాలనీ: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగాలు దరి చేరవని కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. హైదర్‌నగర్ డివిజన్‌లోని నిజాంపేట్ రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అర్బన్ మలేరియా స్కీమ్ కార్యక్రమంలో భాగంగా దోమల నివారణ, వాటి ద్వారా సంక్రమించే వ్యాధులపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సును ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కువ రోజులు నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమ కాటు ద్వారా డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, బోధకాలు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయికుమార్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



మొక్క నాటుతున్న బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌లో పార్టీ ఆదేశాల మేరకు హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ అధ్యక్షతన ఎన్విరాన్‌మెంట్ ఇన్‌చార్జి వీరయ్య చారి ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా నిరంకి రవి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా స్పోక్స్‌పర్సన్ వేణుగోపాల్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి సునీల్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, బాగాని శ్రీనివాస్, పీరయ్య, కోటేశ్వర్ రావు, యాదయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

వేంకటేశ్వరనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో...
వివేకానందనగర్ డివిజన్ వేంకటేశ్వరనగర్ జడ్పీహెచ్‌ఎస్‌లో అమ్మ పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ వంశీరెడ్డితో కలిసి శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయకుడు గోపాల్‌రావుతో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు, కార్యక్రమ కన్వీనర్ భాస్కర్ గౌడ్, కో కన్వీనర్ మల్లికార్జున్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్‌రాజు, కే. వేణు నాయకులు మనోజ్, కనక చంద్రం, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పార్థిబస్తీలో కార్పొరేటర్ పర్యటన

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్థీ బస్తీలో జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణ, జలమండలి శానిటరీ సూపర్‌వైజర్‌లు సాయి, స్వామిలతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శుక్రవారం పర్యటించారు. అధికారులతో మాట్లాడి భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి రోడ్డు కూడా వేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పిట్టల బస్తీ యువత కోసం ఏర్పాటు చేసిన జిమ్‌ను పరిశీలించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఓల్డ్ బోయిన్‌పల్లి: పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలతో పాటు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనాలు అమలు చేసినందుకు బస్తీ దావాఖాన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు సంబరాలు జరిపారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, ఎమ్మెల్సీ కోదండరాం చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, నర్సింహ, శాంతమ్మ, స్వప్న, అనిత, శ్రీలత, పావని పాల్గొన్నారు.

నేటి ధర్నాకు బీసీలు కదలాలి

కూకట్‌పల్లి: అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నా డిక్లరేషన్‌లోని హామీలను అమలు పర్చకుండా బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాంతారావు అన్నారు. శుక్రవారం ఓబీసీ మోర్చా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2న ఇందిరా పార్కు చౌక్ వద్ద మహా ధర్నాకు కదలాలని అన్నారు.